తెలంగాణ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కాకతీయ కళాశాలలో విజయవంతం





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


మల్లారం ముద్దుబిడ్డకు జాతీయ గుర్తింపు"





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 92 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 30 మార్చి 2026


## గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వ హయాంలో దళితుల అణచివేత ఎక్కువ అయిందని కాంగ్రెస్ నేత, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి సంకుచితవాదంతో విద్వేషకర వాతావరణం నెలకొంది. దళితులు, ఆదివాసీ వర్గాలపై దాడులు , వారిపట్ల వివక్ష పెరుగుతోందని అన్నారు. మిగతా2లో...

## భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!



**న్యూఢిల్లీ,మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ సరఫరా పెంపుపై దృష్టి సారించింది.భారతదేశంలో ఎల్పీజీ నిల్వలను పెంచే లక్ష్యంతో పెట్రోలియం ఉత్పత్తులను తరలిస్తున్న మరో రెండు ఇంధన నౌకలు హార్ముజ్ జలసంధి నుంచి బయలుదేరినట్లు సమాచారం. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, మిగతా2లో...

## ఇక భూతల పోరు?

దళాలను మోహరిస్తున్న అమెరికా


చర్చలంటూనే ఇదేం పని ? : నిలదీసిన టెహ్రాన్

ఇరాన్ దాడిలో కీలక నిఘా విమానాన్ని కోల్పోయిన అగ్రరాజ్యం



**వాషింగ్టన్,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్‌పై భీకర భూతల దాడులకు అమెరికా రం గం సిద్ధం చేసుకొంటోంది. ఇందులో భాగంగా ఆదివారం అమెరికాకు చెందిన అత్యంత శక్తివంతమైన యుద్ధనౌక యుఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియాకు చేరింది. అయితే ఇది ఏ ప్రాంతంలో ఉందనేది వెల్లడికాలేదు. ఈ యుద్ధ నౌకలో 2,500 మంది వరకూ మెరైన్ సైనికులు ఉన్నారు. ఇ ప్పటికే ఇక్కడున్న సైన్యంతో కలిపితే ఇప్పుడు ఇక్కడ అమెరికా నావికాదళం బలం 3,500కు చేరుకుంది. ఇక్కడికి అమెరికా మెరైన్స్ చేరుకున్న విషయాన్ని యుఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ సోషల్ మీడియా ద్వారా ప్ర కటించింది. ఇక్కడికి చేరిన ట్రిపోలీ అధునాతన ఉభయచర దాడుల సామర్థ్య

మిగతా2లో...



## పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

అనువైన ప్రదేశాలను గుర్తించాలి : పుష్కర ఘాట్లు అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి.. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రధాన ఆలయాలు , పుష్కర ఘాట్ల అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి

మిగతా2లో...

# భవిష్యత్ టిడిపిదే...

- కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన
- ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి
- పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు





**అమరావతి,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిందన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019-24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని మిగతా2లో...

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



**హైదరాబాద్,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన మిగతా2లో...

# ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు

- పోషణ, పర్యవేక్షణ బిల్లు వారికి రక్షణ కవచం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ



**హైదరాబాద్,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు-2026" కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. "మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం.తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ మిగతా2లో...



## సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

**హైదరాబాద్,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నా బావమరిది, నా తమ్ముడిపై రేవంత్ ఆరోపణలు చేశారు. మీ తమ్ముడు చేసిన అవినీతి, నీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే, నేను సిద్ధమే అని హరీష్ రావు స్పష్టం చేశారు.హౌస్ కమిటీ వద్దు, సీబీసీఐడీ వద్దు, సిట్టింగ్ జడ్జితో విచారణకు రావడానికి దమ్ముందా అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి అంశం నుంచి డైవర్షన్ కోసం మా మీద బురద జల్లుతున్నారు. మిగతా2లో...

## యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి



**న్యూఢిల్లీ,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియాలో గత నెల రోజులుగా కొనసాగుతోన్న యుద్ధం ... ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. మోడి మాట్లాడుతూ ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కీలక ఘటనలు జరిగాయని అన్నారు. గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచమంతా అనేక సమస్యలు ఎదుర్కొందని, దాని నుంచి బయటపడిన తర్వాత.. మిగతా2లో...

## పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం




**హైదరాబాద్,29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పలు పద్దులకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఆదివారం శాసనసభలో విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, కార్మిక, ఉపాధి, అటవీ, పర్యావరణం, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల పద్దులపై శాసనసభ చర్చించింది. పద్దులపై జరిగిన చర్చకు విద్య, వైద్యానికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రోడ్లు, భవనాలశాఖకు సంబంధించి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మికశాఖ మంత్రి వివేక్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమాధానమిచ్చారు. అనంతరం స్పీకర్ సభను సోమవారం ఉదయం మిగతా2లో...

# భవిష్యత్ టిడిపిదే...

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తామని పునరుద్ఘాటించారు. కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నామని విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు తమకు అవసరం లేదన్నారు. కష్టపడే కార్యకర్తలు, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే అని తెలిపారు. ప్రజలతో మమేకం కావాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని, న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ, డిఎస్‌సి భర్తీ వంటి వాటిని అమలు చేశామన్నారు. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్‌లోనూ పెంచబోమన్నారు. అమరావతిలో మొదటి ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తిచేసి ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని, ఇక మూడు ముక్కలాట లేదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అదే అమరావతి అని వివరించారు. భవిష్యత్‌లో పోలవరాన్ని కూడా పూర్తిచేస్తామన్నారు. టిడిపి అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని, వైసిపి చేసే తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌డిఎ గెలవాలని చెప్పారు. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టిడిపి అధ్యక్షులు మాణిక్య యాదవ్, తెలంగాణ నాయకుడు నర్సింహులు మాట్లాడారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సారి వేదికపై యువ నేతలకు పెద్దపీట వేశారు. వేదికపై కార్యకర్తలను, సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో 60 నియోజకవర్గాలకు చెందిన సీనియర్ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు.

# పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి 15 లేదా 20 రోజుల్లోగా నివేదికను అధికారుల కమిటీకి అందజేయాలన్నారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి పంపాలని తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తరువాత ప్రణాళికలకు సంబంధించిన నివేదికపై క్యాబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని నిర్దేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై వారికి సీఎం పలు సూచనలు చేశారు.

# ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు

(మొదటి పేజీ తరువాయి)

బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం" అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజరు పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ "ఇన్ కంప్లీట్ లైఫ్"లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది" అని సీఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఎకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

**పరిహారం పెంచడం సాధ్యం కాదు**

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

# పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

10 గంటలకు వాయిదా వేశారు. అంతకు ముందు జరిగిన చర్చలో ఎంఐఎం శాసనసభ్యులు మహ్మద్ పాషాఖాద్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, బీజేపీ సభ్యులు కాటెపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ సభ్యురాలు డాక్టర్ రాగమయి, కాంగ్రెస్ సభ్యులు బి.మనోహర్ రెడ్డి, బీజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్, సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రులు మంజూరు నిస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదని విమర్శి ంచారు. మంత్రుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. విద్యకు బడ్జెట్ పెంచాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నత విద్య బలోపేతం కాదని తెలిపారు. రోడ్డెక్కుతున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఈవోలుగా ఇతర శాఖల వారిని నియమించొద్దని సూచించారు. అసంఘటితరంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీల దోపిడీ నుంచి కాపాడాలన్నారు. సింగరేణిలో కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలనీ, ఆర్టీసీలో యూనియన్లను పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లపై రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుంది. ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు సూచన బాగుందనీ, అసంఘటితరంగ కార్మికులకు లబ్ది జరిగేలా ఆలోచిస్తామని మాటిచ్చారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన బిల్లును శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను కాపాడుకుంటూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వివరించారు. వైద్యారోగ్యశాఖలో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపడుతున్నట్టు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 10 ఏండ్లలో నిర్లక్ష్యం చేసిన అటవీ, దేవాదాయశాఖలను గాడిలో పెడుతున్నామని చెప్పారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు

**న్యూఢిల్లీ,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరో అరుదైన ఘనత సాధించారు. దేశంలో పవర్‌ఫుల్ ఇండియన్స్ (శక్తిమంతమైన భారతీయులు) జాబితాలో ఆయన చోటు సంపాదించారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన వంద మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 90వ స్థానాన్ని పొందారు. మోదీ ప్రస్తుత కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు అయిన కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు. గతేడాది 2025 అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా (AI 171) విమాన ప్రమాదం.. అలాగే ఇండిగో విమానయాన సంక్షోభాలను పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదే విధంగా దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విమాన ప్రయాణాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. లోక్‌సభ సభ్యుడిగానే కాకుండా కేంద్ర మంత్రిగా పార్లమెంటులో బలమైన ప్రాంతీయ గళాన్ని ఆయన తనదైన శైలిలో వినిపిస్తున్నారు. అలాగే పలు సామాజిక అంశాలపై నిరంతరంగా ఆయన పోరాటం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు రామ్మోహన్ నాయుడు మంచి ఫొటోగ్రాఫర్ కూడా. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 38 ఏళ్ల అత్యంత పిన్న వయస్కుడైన కేంద్ర మంత్రుల్లో ఒకరిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు.



# గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌కు చెందిన దళితులు, ఆదివాసీలతో తాను ఇటీవల మాట్లాడినప్పుడు, వారి సాధకబాధకాలు తెలిసివచ్చాయని ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వారి సాధకబాధకాలను తెలియచేయాల్సిన కనీస బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. 2016 ఉన్నా దారుణ ఉదంతం బాధితుల పట్ల తాము పూర్తిగా సంఘీభావం వ్యక్తం చేస్తున్నామని, వారికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనను కలిసిన బాధితులలో ఉన్న దళితులు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ దళితులతో తాను మాట్లాడినప్పుడు వారి కష్టాలు నష్టాల గురించి ఎంతో అవగావహన కల్గింది. ఆందోళన కల్గించాయని రాహుల్ తెలిపారు. వారికి న్యాయం కోసం మరింతగా స్పందించాల్సిన అవసరం ఉందనే అంశాన్ని గుర్తించానని పేర్కొన్నారు.

# ఇక భూతల పోరు?

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధనౌకగా పేరొందింది. అంతకు ముందు చైనాకు సవాలు విసురుతూ కొంతకాలం జపాన్ తీరంలో మొహరించుకుని ఉంది. అతి కొద్దిరోజుల్లోనే పశ్చిమాసియాకు అత్యంత సుశిక్షితులైన పదివేల మంది వివిధ స్థాయిల సైనికులను పంపిస్తుందని ట్రంప్ ఇటీవల తెలిపారు. చర్చల్లో పురోగతి ఉందని చెపుతూనే ఇరాన్‌పై ఇకపై దాడి తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరిస్తూ వస్తున్నారు. గత 20 సంవత్సరాలలో ఎప్పుడూ లేని విధంగా అమెరికా సేనలు ఇప్పుడు అత్యధిక సంఖ్యలో పశ్చిమాసియాకు చేరాయి. ఇంతవరకూ వైమానిక,క్షిపణుల దాడులలో ఇరాన్ సైన్యం ఎప్పటికప్పుడు శక్తివంతంగా ఉండటం, మరో వైపు అమెరికా సైనిక స్థావరాల ఉన్నాయనే కారణంతో అత్యంత కీలకమైన గల్ఫ్ దేశాలను దెబ్బతీస్తూ ఉండటంతో వెంటనే తీవ్ర కార్యాచరణలో భాగంగా ట్రంప్ ఆదేశాలతోనే భూతలపోరుకు అమెరికా సేనలు సిద్ధం అయినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఇప్పుడున్న బలగాలతోనే ఇరాన్ లోని అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లోకి ఇరాన్ సైనికులు చేరుకుని దాడులకు ,స్వాధీనప్రక్రియకు దిగుతారని వెల్లడైంది. అయితే తక్షణ రీతిలో భూతల దాడులకు అమెరికా దిగుతుందా? లేక మరింత అదును కోసం వేచి చూస్తుందా? అనే విషయంపై స్పష్టత రాలేదు. అమెరికా సేనలొస్తే తగులబెట్టేస్తాం శవపేటికలే భూతల దాడుల హెచ్చరికలపై ఇరాన్ స్పీకర్ స్పందన అమెరికా భూతల దాడులకు సిద్ధం అవుతుందనే వార్తలపై ఇరాన్ స్పీకర్ మెహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరిక సేనలు ఇరాన్ నేలపైకి వచ్చే ఘడియల కోసం చూస్తున్నాం. వారు చేరుకోగానే మా మంటల్లో వారు మాడిపోవల్సిందే. వారినే కాకుండా వారి ప్రాంతీయ స్థాయి వాటాదార్లను కూడా తగు విధంగా శిక్షిస్తామని ఆయన ఘాటైన పదజాలంతో మండిపడ్డారు. అమెరికాకు ధైర్యముంటే ఇరాన్‌పై పదాతిదళ దాడులకు దిగమనండి చూద్దాం అని సవాలు విసిరారు. వారు ఇక్కడికి వస్తే తమ ప్రతీకారం ఎంతతీవ్రంగా ఉంటుందనేది వారికే కాకుండా వారి మిత్ర దేశాల వారికి కూడా తెలిసివస్తుందన్నారు. ఇక అమెరికా నుంచి వెలువడుతున్న చర్చల ప్రతిపాదన గురించి మాట్లాడుతూ వారి షరతులకు తలొగ్గేది లేదన్నారు. అమెరికా నుంచి 15 అంశాల ఫార్ములా అందింది.

# భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలకు భారత నౌకాదళ యుద్ధనౌకలు భద్రత కల్పిస్తున్నాయి.దేశంలో ఇంధన అవసరాలను సమృద్ధిగా తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మూడు ఎల్పీజీ నౌకలు భారత్‌కు చేరుకోగా, త్వరలో మరికొన్ని నౌకలు కూడా రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో దేశంలో ఇంధన సరఫరా అంతరాయం లేకుండా కొనసాగుతుందని భావిస్తున్నారు.

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి : మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను , బదిలీ చేసింది. ఏపీఈడీబీ సీఈవోగా సగిలి షణ్మోహన్‌ను నియమించింది. ఏపీఐఐసీ ఎండీగా ఎఎస్ దినేష్‌కుమార్ , గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మను ,విశాఖ జిల్లా కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్‌ను నియమించింది. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎంఎన్ హరేందిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతిని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను కూటమి ప్రభుత్వం నియమించింది .

# సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఎటువంటి తప్పు చేయకుంటే, విచారణకు రావాలని సవాల్ విసిరారు.మీ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల టెండర్లు పొంగులేటికే ఇచ్చావు. అలాగే, నీ కలల ప్రాజెక్ట్ మూసీ పునరుద్ధరణ మంత్రి పొంగులేటికి ఇచ్చారు. అందుకే పొంగులేటిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నావని విమర్శించారు. 20 స్కామ్‌లపై విచారణకు మేము లేఖ రాశాం. సీఎం రేవంత్‌కు దమ్ముంటే వాటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి

(మొదటి పేజీ తరువాయి)

దేశాల మధ్య కొనసాగుతోన్న యుద్ధాలు పరిస్థితులను మార్చేశాయని తెలిపారు. ప్రస్తుతం అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం గురించి మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులకు సాయం అందిస్తున్న ఆయా ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంధన సరఫరాకు కీలకమైన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తిందని వివరించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని మోడి పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సంక్షోభాన్ని రాజకీయం చేస్తున్నవారిని మోడి హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని.. ఇది 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన విషయమని అన్నారు. ఇక్కడ స్వార్థపూరిత రాజకీయాలకు తావు లేదని చెప్పారు. తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ప్రధాని మోడి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కాకతీయ కళాశాలలో విజయవంతం








**హనుమకొండ ,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కాలేజీ టీచర్స్ అసోసియేషన్( టిజిసిటిఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ రోజు కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయం )హనుమకొండ లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్ష, కార్యదర్శులు డా. బి. శ్రీనివాస గౌడ్, డా. బ్రిజేష్, మహిళా కార్యదర్శి డా. ఎం. భవాని, అసోసియేట్ సెక్రటరీ. డా. అమరేందర్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీ సుభాష్ రెడ్డి, మల్టి జోన్ -1 ఉపాధ్యక్షులు డా. ఏ. రమేష్, కాకతీయ విశ్వవిద్యాలయం సెక్రటరీ డా. డి. సమ్మయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బి. సీతారాములు, డా. జి. మహేందర్,శాతవాహన విశ్వవిద్యాలయం సెక్రటరీ డా. రాజేష్ వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుటకు ప్రవేశపెట్టిన ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విధానం రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు మరియు ప్రభుత్వ కళాశాలలో ప్రవేశపెట్టాలని తద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్య బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డా. బి శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యుల సంక్షేమం, డిగ్రీ కళాశాలల ఉన్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిసిటిఏ పనితీరు పట్ల నమ్మకంతో చందాకాంతయ్య మెమోరియల్ కళాశాల (సికేఎమ్ )నుండి ఇటీవల క్రమబద్ధీకరణ పొందిన అధ్యాపకులు మూకుమ్మడిగా సంఘంలో సభ్యత్వం పొందారు. వీరందరినీ రాష్ట్ర కార్యవర్గం సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో వివిధ కళాశాలల అధ్యాపకులకు సంబంధించిన వేతన బకాయిలు, పదోన్నతికి సంబంధించిన అంశాలు, నూతన వేతన సవరణలో ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ వంటి అనేక అంశాల పరిష్కారానికి సంబంధించిన తీర్మానాలను కార్యవర్గ సమావేశం ఆమోదించింది.

# ఘనంగా 'కాంగ్రెస్ జెండా పండుగ'



**హనుమకొండ ,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున 'కాంగ్రెస్ జెండా పండుగ' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ హాజరై, పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సేవా భావమే కాంగ్రెస్ సేవాదళ్ బలమని ఆయన కొనియాడారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు కీలక నేతలు తాళ్లపల్లి రాజు (హన్మకొండ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు)ఏరుకొండ రవీందర్ గౌడ్ (పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు)పల్లపు యాదగిరి (రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్)నెట్టే బాలరాజు (జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సేవాదళ్)తాటికొండ ప్రసాద్ (జిల్లా జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ సేవాదళ్)బిరుదు రాజు శ్రీధర్ రాజు (సోషల్ మీడియా విభాగం, హన్మకొండ జిల్లా సేవాదళ్)ధూమాల కిషోర్ (పరకాల మండల సేవాదళ్ అధ్యక్షులు)మేకల రవీందర్ (హసన్పర్తి మండల సేవాదళ్ అధ్యక్షులు) సీనియర్ నాయకులు సముద్రాల సోమయ్య, జిల్లెల్ల కృష్ణమూర్తి తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి...








**- బిజెపి రాష్ట్ర నేతలు రంజిత్ మోహన్, పో రెడ్డి శ్రీధర్,రాణి రుద్రమ.**

**కరీంనగర్ రూరల్,మార్చ్29(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్ , కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్స్ , జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన బిజెపి సిద్ధాంతంతోనే నేడు పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూతు స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ 132 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, గుజ్జ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు,వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి లతో పాటు బిజెపి కార్పొరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం ముద్దుబిడ్డకు జాతీయ గుర్తింపు"

- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మల్లారం చిన్నారికి చోటు
- 52 సెకన్లలో 39 నగరాల మారుపేర్లు చెప్పి అబ్బురపరిచిన ప్రాజ్ఞాత్మిక



**హనుమకొండ/భీమదేవరపల్లి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలిక పెద్ది ప్రాజ్ఞాత్మిక తన అసాధారణ జ్ఞాపకశక్తితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రతిష్టాత్మక 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' (IBR) ద్వారా అధికారికంగా 'ఐబీఆర్ అచీవర్' (IBR Achiever) టైటిల్‌ను కైవసం చేసుకుంది.ఫిబ్రవరి 17, 2021న జన్మించిన ఈ చిన్నారి, కేవలం 52 సెకన్ల వ్యవధిలో భారతదేశంలోని 39 నగరాల పేర్లను వాటి భౌగోళిక మారుపేర్లతో (Sobriquets) సహా స్పష్టంగా చెప్పి రికార్డు సృష్టించింది. ప్రాజ్ఞాత్మిక చూపిన ఈ వేగం, జ్ఞాపకశక్తిని పరిశీలించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ యాజమాన్యం ఫిబ్రవరి 24, 2026న ఈ రికార్డును ధృవీకరించింది.ఈ ఘనతకు గుర్తుగా మార్చి 13, 2026న ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ బిస్వరూప్ రాయ్ చౌదరి సంతకంతో కూడిన అధికారిక సర్టిఫికేట్‌ను చిన్నారికి అందజేశారు. ఇంత చిన్న వయసులోనే జాతీయ స్థాయి గుర్తింపు సాధించిన ప్రాజ్ఞాత్మికను గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈ విజయం మల్లారం గ్రామానికి గర్వకారణమని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# చిన్న పిల్లల అనారోగ్య సమస్యలకు స్వర్ణ ప్రాషణ దివ్య ఔషధం...

**- ఆయుర్వేద వైద్య నిపుణులు డా.రావణవేణి ప్రభాకర్**

**కరీంనగర్,మార్చ్29(పీసీడబ్ల్యూన్యూస్):** మానవ సేవయే మాధవసేవ అంటూ ఆయుర్వేద వైద్యులు డా.రావణవేణి ప్రభాకర్ చిన్న పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యల పట్ల ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తూ స్వర్ణ ప్రాషణ ఔషధంతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు.స్థానిక కరీంనగర్ లోని భగత్ నగర్ యందు గల శ్రీ సంహిత ఆయుర్వేద వైద్యశాల యందు ప్రతి పుష్యమి నక్షత్రం రోజున కేవలం వంద రూపాయలకే ఈ ప్రత్యేక ఔషధాన్ని ఇస్తున్నారు.ప్రతి నెల దాదాపు వంద నుండి నూట ఇరవై వరకు పిల్లలు ఈ శిబిరానికి వస్తున్నారు.ఈ సందర్భంగా డా రావణవేణి ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ...ఈ గొప్ప ఔషధం ఆయుర్వేద గ్రంథం అయిన కాశ్యప సంహిత యందు చెప్పబడిన విధంగా తయారు చేసి ఇస్తున్నానని.గత ఏడాదిన్నర కాలంగా పిల్లలకు స్వయంగా ఇస్తున్నానని,పిల్లలలో శారీరక ,మానసిక ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు.ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాపక శక్తి,మేధా శక్తి ,జీర్ణ శక్తి, వ్యాధినిరోధక శక్తి పెరిగిందని, మానసిక సమస్యలతో బాధపడుతున్న పిల్లల్లో సత్ఫలితాలు కనిపిస్తున్నాయని, ముఖ్యంగా మాటలు రాని పిల్లల్లో మాటలు వస్తున్నాయని చెప్పారు.ఈ ఔషధం ఇంకా ఎక్కువ మంది పిల్లలకు చేరాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల్లో ఏ డి హెచ్ డి, ఏ ఎస్ డి, ఏ యు టి ఐ ఎస్ ఎం లాంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు స్వర్ణ ప్రాషణ ఔషధంతో కుదురుగా ఉంటున్నారని, మానసిక ఎదుగుదల మెరుగైందని చెప్పారు. తరచూ జలుబు,దగ్గు, చర్మ సమస్యలతో సతమతమవుతున్న పిల్లలని చిన్న పిల్లల డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లే అవసరం తగ్గిందని చెప్పారు.




# ఆర్టీసీ అభివృద్ధికి ప్రజల సూచనలు కోరుతూ "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమం

**పరకాల, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు మరియు విద్యార్థులతో నేరుగా సంభాషించేందుకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం మార్చి 30, 2026న ఉదయం 11.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు నేరుగా డిపో మేనేజర్‌కు తెలియజేసుకునే అవకాశం ఉంటుంది.ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు 9959226051 నంబర్‌కు కాల్ చేసి ఆర్టీసీ సేవల అభివృద్ధికి సంబంధించిన తమ అమూల్యమైన సూచనలు అందించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, సేవలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 'అరైవ్ అలైవ్' జోరు... ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల దృష్టి



**పరకాల, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రచారం పరకాలలో కొనసాగుతోంది. మూడో దశలో ఐదో రోజు కార్యక్రమంగా ఆదివారం రాజిపేటలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలపై పోలీసులు కట్టడి చర్యలు చేపట్టారు. వాహనదారులను ఆపి ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు తప్పవని, కుటుంబాలకు అనర్థాలు కలుగుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్ల చేత వాహనాలు నడపనివ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.ప్రజలు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం. రమేష్ తో పాటు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# గర్షకుర్తిలో ఉత్సాహంగా 'అమ్మకు అక్షరమాల' పరీక్షలు






**గంగాధర, మార్చి29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలో 'అమ్మకు అక్షరమాల' (ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులైన మహిళలకు ఆదివారం సామూహిక అక్షరాస్యత పరీక్షలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి పరిశీలకులు (క్ఫ్వ గాఎంవతీజవతీ) మరియు వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ మహ్మద్ నుమాన్, జిల్లా స్థాయి పరిశీలకులు విచ్చేసి పరీక్షా విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు వారితో కలిసి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చదువుకు వయస్సుతో సంబంధం లేదని, ప్రతి ఒక్కరూ కనీస అక్షరాస్యత కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. గడచిన 8 నెలలుగా శిక్షణ పొందిన మహిళలు నేడు పరీక్షకు హాజరుకావడం అభినందనీయమని, ఇలాంటి విద్యా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ తమ పంచాయతీ తరపున పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ వాలంటీర్లు, మండల సి.సి కల్లెపల్లి మల్లేశం, గ్రామ వి.ఓ.ఏలు తార, దావీద్, రేణుక, శాంత, గ్రామ సంఘ అధ్యక్షురాలు జ్యోతి, స్వశక్తి సంఘాల మహిళలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# గుండెపోటుతో యువకుడు మృతి... బీఎస్పీ నాయకుల సంతాపం



**జమ్మికుంట, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల రంజిత్ (32) గుండె పోటుతో ఆదివారం ఉదయం మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. యువకుడి అకాల మరణంతో గ్రామంలో శోకసంద్రం నెలకొంది. మృతుని పార్థివ దేహానికి బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అతి చిన్న వయస్సులో రంజిత్ మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటని, ఈ దుర్ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, గంగారపు ప్రశాంత్, గంగారపు తిరుపతి, అంబాల చంద్రయ్య, అంబాల రామ్మూర్తి, గంగారపు వెంకటేష్ (అన్నమయ్య), ప్రవీణ్, సురేష్, యం.డి. రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయండి..

**- ప్రశిక్షణా తరగతుల ముగింపు (సమారోప్) సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్,మార్చ్29(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశి క్షణ మహా అభియాన్ శిక్షణ లో భాగంగా బిజెపి కరీంనగర్ ఈస్ట్, సెంట్రల్, సౌత్ జోన్ బిజెపి శ్రేణులకు కరీంనగర్ లోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆదివారం రోజు శిక్షణ ముగింపు (సుమారోప్) కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపిని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా కొనసాగించడానికి, క్యాడర్ ఆధారిత పార్టీగా బిజెపి శ్రేణుల పనితీరును పెరుగుపరచడానికి ఈ శిక్షణఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్టీ సిద్ధాంతం, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయిలో కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రయాణం కొనసాగించాల న్నారు. ముఖ్యంగా పార్టీ సిద్ధాంతాలను, భావాజాలన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. పోలింగ్ బూత్, మండలం, జిల్లాస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. శిక్షణ తరగతులకు హాజరైన రాష్ట్ర, జిల్లాస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భవిష్యత్తు కార్యాచరణను తగిన విధంగా రూపొందించుకొని ముందుకు కొనసాగాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికల కోసం పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. పార్టీ నాయకుల కార్యకర్తల మెరుగైన పనితీరే వారి ఉన్నత రాజకీయ భవిష్యత్తుకు దోదపడుతుందన్నారు. పార్టీని, సిద్ధాంతాన్ని నమ్ముకొని పనిచేసే కార్యకర్తకు నాయకులకు భారతీయ జనతా పార్టీలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా ఉందని, భవిష్యత్తు అంతా బిజెపి దేనని, తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వై సునీల్ రావు, పోరెడ్డి శ్రీధర్, రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు విద్యాసాగర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీ పర్వేజ్, నగర కార్పొరేటర్లుసాగాని కొమురయ్య వంగల పవన్ కుమార్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, పొన్నం లక్ష్మి , తేల లక్ష్మి, కేపీపీ చంద్ర ,తాటి ప్రభావతి కొలిపాక రమ్యశ్రీ,మేకల వెంకటేష్,మాసం గణేష్, భూపతి రవీందర్ ,గొట్టుముక్కల ఉమారాణి ,మండల అధ్యక్షులు బండారి గాయత్రి కన్వీనర్లు తణుకు సాయి కృష్ణ ,అవదుర్తి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు



**మల్లంపల్లి,మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి గ్రామంలో ఎన్ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరాన్ని మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వైద్యుల ద్వారా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. అవసరమైన వారికి వైద్యుల ద్వారా సలహాలు, చికిత్స వివరాలు అందజేయబడినట్లు తెలిపారు. ఈ శిబిరంలో శంకర్ కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు, వార్డు సభ్యులు వనమా శ్రీనివాస్, చీదర సంతోష్, కత్తి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజాపూర్‌లో భట్రాజు సంఘం అభినందనోత్సవ సన్మాన సభ...కీర్తి సంతోష్ రాజ్‌కు ఘన సన్మానం







**పదవి కాదు... సేవే ముఖ్యం..: కీర్తి సంతోష్ రాజ్**

**భట్రాజు శక్తిని తెలంగాణకు చూపుదాం: కీర్తి సంతోష్ రాజ్ పిలుపు**

**హైదరాబాద్ మార్చి29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇంజాపూర్‌లో భట్రాజు సమాజం మరోసారి తన ఐక్యతను, శక్తిని ఘనంగా ప్రదర్శించింది. తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఆధ్వర్యంలో మార్చి 29 ఆదివారం నిర్వహించిన అభినందనోత్సవ సన్మాన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భట్రాజు సమాజానికి చెందిన ప్రముఖులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘ ఐక్యతను చాటారు. ఈ వేడుకలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్‌ను ఘనంగా సన్మానించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. జర్నలిజం రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఆయన సేవలను కొనియాడుతూ సంఘ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠ పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ భట్రాజు సమాజానికి సంబంధించిన కార్యక్రమాలను పత్రికల ద్వారా ప్రజలకు చేరవేస్తూ, సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ కీర్తి సంతోష్ రాజ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలాంటి వ్యక్తులను సన్మానించడం సంఘానికి గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం కీర్తి సంతోష్ రాజ్ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సేవ చేయడానికి పదవులు అవసరం లేదు సేవ చేయాలన్న సంకల్పం ఉంటే చాలు, సమాజానికి ఉపయోగపడే ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అదేవిధంగా భట్రాజు సంఘ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సంఘ పెద్దలు అండగా ఉండాలి. ఐక్యతే మన బలం అని సూచించారు. రాబోయే గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి భట్రాజు సమాజం రాజకీయంగా తన శక్తిని నిరూపించుకోవాలి. ఎక్కువ సంఖ్యలో పోటీ చేసి, బంపర్ మెజారిటీతో గెలిచి మన బలం ఏంటో తెలంగాణకు చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం భట్రాజు సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, భవిష్యత్ రాజకీయాల్లో సంఘం పాత్రపై స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కరీంనగర్‌లో మొహమ్మద్ కలిముద్దీన్‌కు ఘన సత్కారం..



**కరీంనగర్ టౌన్ మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా సంఘటన్ శ్రీజన్ అభియాన్ అబ్జర్వర్‌గా మొహమ్మద్ కలిముద్దీన్ నియమితులైన సందర్భంగా, ఆయనకు నగరంలో ఘన సత్కారం నిర్వహించారు. ఈ నియామకానికి సంబంధించి నేషనల్ కోఆర్డినేటర్, తెలంగాణ మైనారిటీ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ షకిల్ నవాజ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రోజు నగరంలోని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మొహమ్మద్ కలిముద్దీన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఎస్కే అక్బర్ అలీ, అబ్దుల్ రహ్మాన్, లయీఖ్ ఖాద్రీ, జమీలోద్దీన్, ఎండీ మతీన్, ఎండీ కలిము, ఇమ్రాన్, కీర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను వెంటనే పరిష్కరించిన వార్డు సభ్యుడు


**● ఆదివారం అయినా పైపులైన్ మరమ్మతు**

**ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరణ**



**ములుగు, మార్చి 29 (పి.సి.డబ్ల్యూ ఏటూరునాగారం):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 14వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. గత నాలుగు రోజులుగా పైపులైన్ దెబ్బతినడంతో ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పైప్ డ్యామేజ్ కావడం, విద్యుత్ లైన్ మార్పుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోయిందని సమాచారం. ఈ సమస్యపై స్పందించిన 14వ వార్డు సభ్యుడు గండేపల్లి నాగరాజు సెలవు దినం అయిన ఆదివారం కూడా గ్రామ ప్రజలను సమీకరించి వెంటనే చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది, యువత సహకారంతో పూడిక తొలగించి, దెబ్బతిన్న పైపులను సరిచేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. సమస్యను తక్షణమే పరిష్కరించడంతో గ్రామ ప్రజలు ఉపశమనం పొందారు. **ప్రజల అభినందనలు** సమస్యను వేగంగా పరిష్కరించిన వార్డు సభ్యుడు గండేపల్లి నాగరాజును గ్రామ ప్రజలు అభినందించారు. ఇలాంటి ప్రజాప్రతినిధులు ఉంటే తమకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. గ్రామ యువత కూడా చాకచక్యంగా సహకరించి పనులను త్వరగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించింది.

# సిద్ధాంతమే బీజేపీ స్ట్రెంత్...క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి...



**నగర మేయర్ కొలగని శ్రీనివాస్...**







**కరీంనగర్,మార్చ్29(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తోనే పార్టీ ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని, క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అని నగర మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణలో భాగంగా కరీంనగర్ మండలం, నార్త్ జోన్ శిక్షణ శిబిర ముగింపు (సమారోప్) కార్యక్రమంలో మేయర్ కోలగని శ్రీనివాస్ పాల్గొని పై వ్యాఖ్యలు చేశారు . సమరోప్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నేతలు సంగ నరేష్, అయ్యశీ గారి ప్రభాకర్రెడ్డి, రాణి రుద్రమ, ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరు శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతం... దేశం కోసం మన పార్టీ ఆలోచించే విధానంతోనే నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం, బిజెపి పట్ల ప్రజలంతా ఎంతో విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లడానికి కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా ప్రధనకార్యదర్శి లు తల్లాపల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి మీడియా సెల్ జిల్లా కన్వీనర్ కటుకం లోకేష్ మండల అధ్యక్షులు సంతోష్ పదం శివరాజ్ కార్పొరేటర్ లు సోమిడి వెనుప్రసద్ బండారి వేణు సాదినేని లావణ్య మునిశేఖర్ సాయిల్ల శ్రావణి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఈ నేల నుండి ఇస్రో వరకు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు: డా:నైనా జైస్వాల్

**కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే: క్రీడాకారిణి నైనా జైస్వాల్**

**,అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**మహిళామణుల కేరింతలతో**

**పులకించిన పద్మశాలి భవనం..**

**వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ మణులకు**

**ఉత్తమ పురస్కారాలు**

**సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించిన**

**ఏబిపిఎస్ మహిళా మణులు..**





**హైదరాబాద్ మార్చి 29(పిసి డబ్ల్యూ న్యూస్):** నారాయణగూడలో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మహిళా అధ్యక్షురాలు దుష్యంతల హోస్ట్‌గా వ్యవహరించి, సమగ్రంగా కార్యక్రమాన్ని నడిపించారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ వేడుకలు సంఘంలోని మహిళల ఐక్యతను, ప్రతిభను ప్రతిబింబించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, యువతలో అత్యంత ప్రేరణనిచ్చే వ్యక్తిత్వంగా నిలిచిన నైనా జైస్వాల్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకుంటూ మహిళలు, ముఖ్యంగా యువత తమ లక్ష్యాల సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే అని ఆమె పేర్కొన్నారు. తన ప్రసంగంలో మహిళల సాధికారత, స్వయం విశ్వాసం, విద్య యొక్క ప్రాముఖ్యతపై విశేషంగా ప్రస్తావించారు. యువత తమ సామర్థ్యాలను గుర్తించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాల్‌ను ఒక అవకాశంగా తీసుకుని ముందుకు సాగాలని ఆమె ప్రేరణాత్మకంగా వివరించారు. ఆమె చెప్పిన ప్రేరణాత్మక సూక్తులు సభలోని అందరినీ ఆకట్టుకుని, ముఖ్యంగా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, మీడియా తదితర రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ అనుభవాలను పంచుకుని, సమాజంలో మహిళల పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా మణులకు సన్మానంతో పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు తమకు ఎంతో ప్రేరణనిస్తాయని, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయని తెలిపారు. సంఘం తరఫున మహిళల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు. మహిళల సాధికారతకు అంకితభావంతో పనిచేస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం నిర్వహించిన ఈ మహిళా దినోత్సవ వేడుకలు సమాజంలో సానుకూల మార్పులకు దారి తీసేలా నిలవాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని కార్యక్రమం ముగింపులో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఇది మరపురాని అనుభూతిని అందించింది. ఈ సందర్భంగా క్రీడాకారిణి నైనా జైస్వాల్ ను,ఆమె తల్లి (భాగ్యలక్ష్మి)ని మహిళా మణులు ఘనంగా సత్కరించారు. చిన్నారి కందగట్ల శ్రీనిధి చేసిన భారత నాట్యం అందరినీ ఆకట్టుకుంది, ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, గ్రేటర్ అధ్యక్షురాలు పొరండ్ల శారద, ఏబిపిఎస్ ఉప అధ్యక్షురా లు బసాని పద్మ, కోశాధికారి మిరియాల విశ్వరేఖ, కార్యదర్శులు పొట్టబత్తిని అరుణ, వై.వాణి,కృష్ణ సంతోషి, గడ్డం కీర్తన, ఐటిపాముల స్రవంతి, టీపి పిఎస్ స్టేట్ ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక, వర్ణలీల, వెంగళ పద్మ, వంగరీ స్వర్ణలత, డాక్టర్ సమత, అమరావతి, పోచం సుజాత,యశోద వంగ,చిలుకూరి మాధవి, పులి భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా,మార్చి29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 30వ తేదీన సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఐటీడీఏ ఏటూరు నాగారం లో నిర్వహించే గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈనెల 30వ తేదీనక్ష కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనుల, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నీటి గుంటలో మునిగి ఇద్దరు బాలురు మృతి

**సత్తుపల్లి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలోని ఎన్‌టీఆర్ కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన వంటిపులి తిరుపతమ్మ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు.పోలీసు తెలిపిన వివరాల ప్రకారం అదే కాలనీకి చెందిన ఆమె కుమారుడు వంటిపులి దేవ (13) మరియు వంగూరి నాగబాబు (12) ఆదివారం మధ్యాహ్నం సత్తుపల్లి ఎన్‌టీఆర్ కాలనీ శివారులో ఉన్న కొప్పుల శ్రీనివాసరెడ్డి మామిడి తోటలోని నీటి గుంటల వద్దకు వెళ్లారు. అక్కడ గుంటలోని నీటిలో ఈత కొడుతూ ఆడుకుంటుండగా, అనుకోకుండా ఇద్దరూ నీటిలో మునిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది.ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.ఈ ఘటనపై ఎస్.ఐ ఎస్ వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.స్థానికులు, తల్లిదండ్రులు పిల్లలు ఇలాంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకం: సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి




**సత్తుపల్లి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్)** :ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా సురక్షితంగా గమ్యం చేరడం ప్రాణాలతో ఉండటం అనే లక్ష్యంతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని వాటి ప్రాముఖ్యతపై సత్తుపల్లి లోని జెవిర్ కాలేజ్ లో వాకార్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**- గ్రామీణ ప్రాంతాలలో విబి జి రాం జీ ద్వారా ఉపాధి కల్పించాలి**

**- సాగర్ నీటిని ఏప్రిల్ 30 వరకు విడుదల చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్)** : గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిచి మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధర రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నుంచి మొక్కజొన్నలను కారుచౌకగా కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, రైతులు క్వింటాకు రూ.800 నుంచి రూ.1000 మేర నష్టపోతున్నారని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా సమితి సమావేశం ఆదివారం గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. జాగర్లముడి రంజిత్ అధ్యక్షతన రెండవ రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ... వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గతేడాది మొక్కజొన్న లాభసాటిగా ఉండడంతో ఖమ్మం జిల్లాలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని ఆయన తెలిపారు. యాసంగి కోతలు కూడా ప్రారంభమయ్యాయని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎటువంటి కొర్రీలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని సురేష్ కోరారు. అనేక పంటలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో వివిధ దశలలో ఉన్నందున నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఏప్రిల్ 30 వరకు నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వారబంధి పెట్టిన రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఏప్రిల్ ఒకటి నుంచి 30 వరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పేదలు పట్టణాలకు వలస పోతున్నారని విబి జి రాం జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలన్నారు. పనికి సంబంధించి హాజరు విషయంలో పలు రకాల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎటువంటి అభ్యంతరాలు లేకుండా నిరంతరాయంగా ఉపాధి కల్పించి తక్షణం వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని సురేష్ డిమాండ్ చేశారు. పార్టీ శత వసంతాల ముగింపు సభను విజయవంతం చేసినందుకు పార్టీ కార్యకర్తలకు, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యర్థులు ఏకమై సిపిఐని దెబ్బతీయాలని ప్రయత్నం చేసినా ప్రజలు పార్టీకి అండగా నిలిచారని మరి కొన్ని స్థానాల్లో విజయం సాధించాల్సి ఉన్న వివిధ కారణాలతో ఓటమి చెందినట్లు సురేష్ తెలిపారు. పార్టీ నిర్మాణ కర్తవ్యాలపై దృష్టి సారించాలని గ్రామశాఖ నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు హేమంతరావు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టులు పెన్‌డౌన్.. కెమెరా డౌన్‌కు సిద్ధం

**ఇండ్ల స్థలాలు... జర్నలిస్టుల హక్కు**

**ఇండ్ల స్థలాల సాధన కోసం ఎటువంటి పోరాటానికైనా టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం**

**అవసరమైతే పెన్ అండ్ కెమెరా డౌన్ కూడా చేపడతాం..**

**అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**ధ జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం**

**మోసపూరిత చర్యలను సహించేది లేదు.. జర్నలిస్టులు గమనించాలి**

**జర్నలిస్టు రాంబాబు ఇండ్ల స్థలాల దీక్ష విరమణ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ ద**

**ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

**హక్కుల కోసం పోరాడితే అపనిందలు మోపారు : రాంబాబు**







**ఖమ్మం ప్రతినిధి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇండ్ల స్థలాలు జర్నలిస్టుల హక్కు.. వాటి సాధన కోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అవసరమైతే పెన్ అండ్ కెమెరా డౌన్ లు కూడా చేపడతామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం 14 రోజులుగా స్థానిక ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబుకు ఆదివారం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. జర్నలిస్టుల సమష్టి ప్రయోజనాల కోసం సంఘటితంగా పోరాడుదామని ఖదీర్, శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందులను సైతం పక్కకు పెట్టి జర్నలిస్టుల సమష్టి ప్రయోజనాల కోసం రాంబాబు దీక్ష తలపెట్టడం అభినందనీయమని, జర్నలిస్టుల పక్షాన ముందుకు వచ్చి దీక్షకు కూర్చున్న తనకు తొలుత అండగా నిలుస్తామన్న సంఘాలు ఆ తర్వాత ముఖం చాటేయడం... వారి మోసపూరిత వైఖరికి నిదర్శనం అని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ద్వారా పలుమార్లు ఇండ్ల స్థలాలు పొందిన వారు... నిబంధనల ప్రకారం ఇప్పుడు మళ్లీ ఇండ్ల స్థలాలు రావని, రానీయరని తమ పదవులు, ప్రాపకం కోసం జర్నలిస్టులను పక్కదోవ పట్టించే చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. జర్నలిస్టుల ప్రయోజనాల కోసం సంఘాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతు కూడగడతామని, ఇండ్ల స్థలాలు సాధించేందుకు దశల వారీ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకూ ఉద్యమాలు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటిస్తున్నట్లుగా న్యాయపరమైన చిక్కులు లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాను నమ్మిన ఓ యూనియన్, మరో యూనియన్ తో కుమ్మక్కై తన ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం పట్ల మనోవేదనకు గురైనట్లు రాంబాబు పేర్కొన్నారు. తనను దీక్ష చేపట్టమని చెప్పిన జర్నలిస్ట్ సంఘాల నేతలు ఆ తర్వాత తాను చేస్తున్న దీక్షపై నిందలు వేసే విధంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ నిర్మాణాత్మక సంఘంగా టీడబ్ల్యూజేఎఫ్ నికరమైన ఉద్యమాలు చేస్తోంది కాబట్టే తాను ఈ సంఘం తో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందుకే తాను ఇప్పటివరకు పని చేసిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్)కు, ఆ యూనియన్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నానని రాంబాబు ప్రకటించారు. తనకు ఆహ్వానం పలికి అక్కున చేర్చుకున్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుబాటి మాధవరావు, జిల్లా కమిటీ సభ్యులు కూరాకుల గోపీ, ఎస్ కే జానీపాష, నలుబోల మధుశ్రీ, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, కెమెరామన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, భూక్యా గణేష్, అర్షద్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌జికే అంబేద్కర్ సెంటర్లో ముక్ నాయకుల విగ్రహాలకు పూలమాలలు





## నాడు ఇస్టు ఇండియా ..
## నేడు సౌత్ ఇండియా
## అంబెడ్కర్ అంటే ఒక రాజకీయ యుద్ధం
## ముఖ్య అతిథి : పిడమర్తి రవి (తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ )

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ దమ్మాయి గూడ డివిజన్ లోని అర్జీకే అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగే మహానుభావులకు ప్రతి ఆదివారం పూల మాల కార్యక్రమం ఈ 9వ వారం జ్ఞానమల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడమర్తి రవి ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్ స్సి కార్పొరేషన్ చైర్మన్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ లకు పూల మాలు వేసీ స్మరించుకున్నారు అనంతరం అంబెద్కర్ సంఘం అధ్యక్షులు గోల్లూరి రాజు ఈ నాటి సభ అధ్యక్షతలో మంగళపురి వెంకటేష్ మాజీ కౌన్సిలర్, సామజిక సేవకుడు, గుజ్జుక పర్శురాం మాల మహానాడు జిల్లా కన్వీనర్, ఎర్ర కృష్ణ బి ఎస్ పి, అర్జీకే వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతారాజు రాములు, ఈగ శ్వేత డైరెక్టర్ మేడ్చల్ మార్కెట్ యార్డ్, పులిపాక తిరుపతి, స్వామి 2ఎష్ట్రు, మాల సంఘం గౌరవ అధ్యక్షులు అబ్బులు, మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయం లో ఈ నాటి పూల మాల అతిధి పిడమర్తి రవి తో ఉన్న సందర్భన్ని అయన తో కలిసి పని చేసిన క్షణాలు గుర్తుచేసుకున్నారు. అనంతరం ఈ నాటి ముఖ్య అతిధి పిడమర్తి రవి ( తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్ స్సి కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ స్టూడెంట్ జే ఏ సీ చైర్మన్,బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఫౌండర్, మాదిగ జే ఏ సీ ఫౌండర్ మరియు మార్వడో గో బ్యాక్ జే ఏ సీ ఫౌండర్ ) మాట్లాడుతూ స్వాతంత్రి యానికి ముందు ఇస్ట్ ఇండియా కంపెనీ మన ఇండియా కు వచ్చి చిన్న చిన్న వ్యాపారలు చేస్తూ మొత్తం ఇండియా ను ఆక్రమించినట్టుగా ఇప్పుడు సౌత్ ఇండియా కంపెనీ (మార్వాడి) తెలంగాణ కు వచ్చి మొత్తం తెలంగాణ ను అక్కమించే ప్రయత్నం చేస్తున్నారు దానికి వ్యతిరేకంగా నేను మార్వాడి గో బ్యాక్ ఉద్యమం చేశాను, చేస్తున్నాను మీరు కూడా మేల్కొని ఉండాలి లేకపోతె ఇంత పెద్ద కాలనీనీ ఆ మార్వాడి వాళ్లు అస్తగతం చేసుకుంటారు అని చేర్పుతూ అంబెద్కర్ రాజకీయ యుద్ధం అంటే 2006 లో నేను ఎం పి టి సీ కి పోటీ చేశాను బి ఎస్ పి పార్టీ నుండి కానీ అక్కడ అగ్రకులం వాళ్లు ఎక్కువగా ఉన్నారు అప్పుడు డాక్టర్,,విశారదన్ మహారాజ్, బి ఎస్ పి, పార్టీ సీనియర్ నాయకులు సలహా మేరకు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన బి ఎస్ పి పార్టీ అభ్యర్థి గా బరిలోకి దిగి భారీ మెజారిటీ తో గెలిచేను ఇక్కడ అంబెద్కర్ రాజకీయ యుద్ధం అని ఎందుకు అన్నాను అంటే రాజ్యాంగ పరిషత్ కు ఎన్నిక కావాలి అంటే అక్కడ ఉన్న అగ్రవర్ణ కుల హంకార వ్యక్తులను ఓడించి రాజ్యాంగ పరిషత్ కు ఎన్నికైతారు కానీ ఆ ప్రాంతాన్ని దేశ విభజన సమయంలో అంబెద్కర్ గెలిచినా పశ్చిమ బెంగాల్ ప్రాంతాన్ని భూ భాగం పోయినప్పటికి పాకిస్తాన్ లో కలిపారు అప్పుడు డాక్టర్ అంబెద్కర్ ఆలోచన లో పడ్డాడు మొదట ఓడిపోయిన బొంబాయి నియోజకవర్గం నుండి గెలిచినా అభ్యర్థి రాజీనామా చేయడం తో అక్కడ కాళీఐనది అక్కడి నుండి ఎలాగైనా పోటీ చేసి గెలువాలి నా దళిత జాతి కి రాజ్యాంగం ద్వారా విముక్తి కల్పించాలి అనే దృఢ సంకల్పం తో అక్కడ ఆయన జ్ఞానన్ని ఉపయోగించి ఓడిపోయిన బొంబాయి నుండి రాజ్యాంగ పరిషత్ కు సభ్యునిగా గెలిచి 389 మందిలో లో ఒకరిగా అంటే 388 మంది ఒకే పార్టీ అంబెడ్కర్ ఒక్కరు ఒక్క పార్టీ అంటే ఇక్కడ మనమంతా అర్ధం చేసుకోవాలి 388 మందికి రాజ్యాంగ పరిషత్ మీద ఏ మాత్రం అవగాహనా లేదు ఒక్కరు గా ఉన్న బాబా సాహెబ్ మొత్తం రాజ్యాంగన్ని రాసే బరువు ను తాను తాను రాత్రి పగలు తేడా లేకుండా ఆరోగ్యన్ని లెక్క చేయకుండా సర్వం త్యాగం చేసి 2సం 11 నెలల 18 రోజులు రాసిన రాజ్యాంగం 1950 సం నుండి మనం ఫలితాలు అనుభవిస్తున్నాం ఇదంతా నేను మీకు చెప్పడానికి కారణం మనం ఏ పని చేసిన జ్ఞానం తో చేయాలి అని తెలియడానికి అని రేపు ఏప్రిల్ 14న బాబు జగజీవ్ రామ్ నుండి అంబెద్కర్ 125 అడుగుల విగ్రహం వరకు ర్యాలీ లో భారీ ఎత్తున పాల్గొనాలి విజ్ఞప్తి చేసారు. అంతకు ముందు కాలనీ వాసులు శాలువాలతో సన్మానించారు అనంతరం అంబెద్కర్ సంఘం అధ్యక్షులు డాక్టర్, గోల్లూరి రాజు పూల మాల కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ముక్యంగా గాదె రామకృష్ణ, నాగరాజులకు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య సలహాదారులుఈగ శ్వేత, అబ్బులు, పులిపాక తిరుపతి, గుజ్జుక పర్శురాం, పోతరాజు రాములు. సలహాదారులు స్వామి,జగన్ నాద్, ఎస్ సంపత్, జెల్లా నర్సింహా,గౌరవ అధ్యక్షులు మంగళపురి వెంకటేష్ మాజీ కౌన్సలర్. అధ్యక్షులు డాక్టర్,,గోల్లూరి రాజుఆర్గనైజింగ్ సెక్రెటరీనామడి రాజా. సందీప్, జాయింట్ సెక్రటరీ గాదె రామకృష్ణ, ముద్దసాని నరేష్, కన్నయ్య. కోశాధికారి గాలి సురేష్, ఉపాధ్యక్షులుపాడుగుల రూప, జ్యోతి, సాయి రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ పేరం ఎల్లయ్య, పాముల రంగయ్య,బొల్లం పాండు, జిమ్ వెంకటేష్ కమిటీ సభ్యులు ఖాదీర్,దాస్, అజయ్, నాగరాజు, శ్రీనివాస్, డి నాగేశ్వరావు. అంబెద్కర్ సంఘం దమ్మాయిగూడ అధ్యక్షులు బోడ నరేష్,బయ్యే గౌతమ్,పాడుగుల చంద్రమౌళి (స్వేరో )సానది సాయిబాబా, నము నాయక్, దేవేందర్, ఎం కుమార్, సిరాజ్ ఖాన్, కే శ్యామ్ సుందర్, పి రాజు,చిన్న, వెంకట్, బి మల్లేశం, పి స్వాతి, బి రాంబాబు, కే రామ్ గోపాల్, బి చెంద్రశేఖర్, ఆర్ జి కె డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,అంబేద్కర్ సంఘం సభ్యులు,డబుల్ బెడ్ రూమ్, ఆర్ జి కె కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం







## ● ఎన్టీఆర్ సేవలకు నివాళులు, సంక్షేమ పథకాల జ్ఞాపకం ● రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కార్యాలయంలో ఉత్సాహభరితంగా కార్యక్రమాలు జరిగాయి. మొదటగా కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1982లో ఎన్టీఆర్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు, రూ.2 కిలో బియ్యం పథకం, వృద్ధాప్య పింఛన్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల హృదయాలను గెలుచుకున్న పార్టీగా టిడిపి నిలిచిందని పేర్కొన్నారు. 44 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా పలు రాష్ట్రాల్లో వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం నాయకులు ఎన్టీఆర్ సర్కిల్ వరకు పాదయాత్రగా వెళ్లి విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రసంగాలను వీక్షించారు. వేడుకలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, హాజరైన సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిడిపి స్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన కట్టుబాటు నేటి తరం నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమ వాసు, మందడపు సుధాకర్, మంద వెంకటనారాయణ, మండపూడి శ్రీనివాస్, గుండెపిన్ని నాగేశ్వరరావు, చింతనిప్పు నాగేశ్వరరావు, మీగడ రామారావు, నాగార్జున శ్రీనివాస్, రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, చలసాని ఝాన్సీ, నల్లమల రంజిత్, కన్నేటి పృథ్వీ, నాగండ్ల లక్ష్మణ్, నున్నా నవీన్, బ్రహ్మం, నల్లమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడికి 'స్థల' దానం

● 60 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన తుళ్లూరి దంపతులు

● విరాళం విలువ రూ. 6 లక్షలు.. దాతలకు ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయ విస్తరణకు అదే డివిజన్ లో నివాసం ఉంటున్న తుళ్లూరి మాధవరావు - కోటేశ్వరి దంపతులు విరాళం అందించారు. ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా సుమారు రూ. 6 లక్షలు విలువ చేసే 60 గజాల తమ స్థలాన్ని ఆలయానికి విరాళంగా ఇస్తున్నట్లు స్థల పత్రాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు. **తుళ్ళూరి దంపతులకు అభినందన..** ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్ మాట్లాడుతూ.. ఆలయ విస్తరణకు తమ వంతు సహాయంగా స్థలాన్ని దానం చేసిన మాధవరావు దంపతులను అభినందించారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, నాగటి శ్రీనివాసరావు, శీలం వీరబాబు, గిరిశాల రామారావు, పందుల తిరుపతిరావు, భూక్యా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్ ఓరియన్ టేషన్ ట్రైనింగ్ వర్క్ షాప్ విజయవంతం







## డివిజన్లలో పని చేయడానికి 50మంది వాలంటీర్లకు శిక్షణ ఇచ్చాం
## ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్


**కరీంనగర్ టౌన్ మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ఎస్ ఐ ఆర్ ఓరియంటేషన్ వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమం, ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకుఎస్ఐఆర్ మ్యాపింగ్, ప్రోజెనీ మ్యాపింగ్, సెల్ఫ్-ప్రోజెనీ మ్యాపింగ్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ తద్వారా శిక్షణ పొందిన వాలంటీర్లు ఎస్.ఐ.ఆర్ కార్యకలాపాల సమయంలో సమర్థవంతంగా నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు సహాయ సహకారాలు అందించడానికి సుమారు 132మంది వాలంటీర్లకు, ట్రైనర్ల ద్వారా తర్ఫీదు శిక్షణను ఇప్పించామన్నారు. ఎంఐఎం పార్టీ ద్వారా నగరంలోని 66 డివిజన్లో 132 మంది వాలంటీర్లు పనిచేస్తారని చెప్పారు. ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒక హెల్ప్



డెస్క్ ను ఏర్పాటు చేస్తామన్నారు. 60వ డివిజన్ కార్పొరేటర్ నసీం సుల్తానా, మాజీ కార్పొరేటర్ రాఫియా సుల్తానా ఆధ్వర్యంలో మహిళా విభాగం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాం వేదికగా ప్రతిరోజు హెల్ప్ డెస్క్‌ను నిర్వహిస్తామన్నారు. ఎంఐఎం నాయకులు ఇబ్రహీం, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ అరిఫ్ అహ్మద్, నాయకులు బాబుజానీ, అజర్ దబీర్, వాజిద్ అలీఖాన్, అబ్దుల్ గఫ్ఫార్, షబ్బీర్, సాజిద్, అన్వర్ ఖాన్, ట్రైనర్లు ముజీబ్ ఆయుబ్, ఎహ్ తేషామొద్దీన్, వసీం అక్రం, 100మంది ఎంఐఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమియత్-ఎ-హఫ్ఫాజ్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం

**కరీంనగర్ టౌన్ మార్చ్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ముకర్రంపురాలోని కరీంనగర్ ఫంక్షన్ హాల్‌లో జమియత్-ఎ-హఫ్ఫాజ్ అధ్యక్షుడు ఖాజీ అహ్మద్ మంక్బత్ షా ఖాన్ అధ్యక్షతన ఒక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ఫాదర్ క్రిస్టోఫర్ ఎమ్మార్వో ఈ. నరేంద్ర పాల్గొన్నారు. ఈ ఈద్ మిలాప్ కార్యక్రమంలో నగర ప్రముఖులతో పాటు దేశంలోని ముస్లిమేతర సోదర సోదరీమణులు కూడా పాల్గొన్నారు. దేశ సోదర సోదరీమణులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జమియత్-ఎ-హఫ్ఫాజ్ చేపట్టిన సామాజిక సంక్షేమ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, మత పెద్దలు పాల్గొన్నారు. జమియత్-ఎ-హఫ్ఫాజ్ అతిథులకు విందు భోజనం మరియు షేర్-ఎ-ఖోర్మాను అందించింది. ఈ కార్యక్రమంలో జమియత్ హఫాజ్ అధికారులు హఫీజ్ జియావుల్లాఖాన్, హఫీజ్ మోజామ్ హుస్సేన్, హఫీజ్ వసీముద్దీన్, హఫీజ్ రిజ్వాన్ ఫలాహి, హఫీజ్ సాదిఖ్ అలీ అహ్మద్, హఫీజ్ ముదస్సర్ ఉర్ రెహమాన్, హఫీజ్ ఫరీదుద్దీన్, వసీమ్ మహ్మద్, హఫీజ్ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై నేను అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వక్రీకరించారు..

**వదంతులను నమ్మవద్దు.. ఎవరైనా అలా భావిస్తే క్షమాపణ చెబుతున్నా..**


**ఒక మీడియా ఛానల్ కాంగ్రెస్ పార్టీపై ఉద్దేశపూర్వకంగా విషం చిమ్ముతుంది**

**42 సంవత్సరాల జీవన్ రెడ్డి రాజకీయ జీవితంలో 14 సార్లు ఎమ్మెల్యే టికెట్, 3సార్లు ఎంపీ టికెట్, 2 సార్లు మంత్రి పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి ఏమి చేశారో చెప్పాలి..?**

**తనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలకు జీవన్ రెడ్డి నామినేటెడ్ పదవులు పార్టీ పదవులైనా ఇప్పించినారా..?**

**రేవంత్ రెడ్డి నాయకత్వంలో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు తప్ప జీవన్ రెడ్డి కృషి లేదు: పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం**

**కరీంనగర్ టౌన్ మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం నేడు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి కరీంనగర్ ఆర్&బి అతిథి గృహంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను గజ్జెల కాంతం తీవ్రంగా ఖండించారు.మొదట గజ్జెల కాంతం మాట్లాడుతూ నిన్న మీడియాను ఉద్దేశించి తాను అభ్యంతర కర వ్యాఖ్యలు చేసినట్లుగా వస్తున్న వార్తలపై స్పందిస్తూ నేను మీడియా గురించి తప్పుగా మాట్లాడినట్లు ఒక ప్రచారం జరుగుతుంది, వాస్తవానికి మీడియ పట్ల నాకు గౌరవం ఉంది, నేను విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమం వరకు తెలంగాణ జెఏసి చైర్మన్ గా, కాంగ్రెస్ పార్టీ లో 2014 నుండి ఇప్పటివరకు నాకు ఎంతగానో సహకరించింది, ఒక్క మాటలో చెప్పాలంటే మీడియా నాకు కన్న తల్లి లాంటిది.. **నేను మీడియాను ఎప్పటికీ జీవితంలో మర్చిపోను** ఈ రాష్ట్రంలో ఉన్న మీడియాతో నేషనల్ మీడియాకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా మీడియాకు నేను జీవితకాలం రుణపడి ఉంటాను, చిన్న జాతి బిడ్డగా నేను ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను, తిరుగుబాటు చేసుకుంటూ ఉద్యమాన్ని ఒకవైపు నడిపిస్తూ అన్ని వర్గాల కోసం గిరిజనుల కోసం దళితుల కోసం ఉద్యమాలు చేశాను ఇవన్నీ మీడియోకు తెలుసు.అలాంటి మీడియాను ఉద్దేశించి నేను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదు, చేయను కూడా.. ఎవరైనా నేను తప్పుగా




మాట్లాడినట్టుగా భావిస్తే వారికి నేను చెబుతున్నాను అని అన్నారు.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సందర్భంలో భాగంగా మాట్లాడుతుంటే ఒక మీడియా ఛానల్ కాంగ్రెస్ పార్టీ మీద విషం కక్కుతుంది, జీవన్ రెడ్డిని ఎప్పుడు ఇంటర్వ్యూ చేసినా కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్యాయం చేసింది అని మాట్లాడటం తప్ప కాంగ్రెస్ పార్టీ కోసం జీవన్ రెడ్డి ఏం చేసినారు అని ఆ మీడియా ఎప్పుడూ జీవన్ రెడ్డిని ప్రశ్నించలేదు. మీడియా ప్రజల పక్షాన ఉండాలి తప్ప ఎవరో ఒక వ్యక్తి ప్రయోజనం కోసం పని చేయడం మంచిది కాదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రజాప్రయోజనం కోసం ఏమి మాట్లాడినా ఆ ఒక్క చానల్ మాత్రం ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తుంది,రాష్ట్రస్థాయిలో బడుగు, బలహీన దళిత గిరిజన బిడ్డలకు మీడియా అండగా ఉంది. మీడియా లేకపోతే బలహీన వర్గాల ప్రజలు సమాజంలో అణిచివేతకు గురయ్యే వారు. 40 ఏళ్లుగా తన వెంట ఉండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు జీవన్ రెడ్డి ఎందుకు సహకరించలేదు వారు ఎదుగుదలకు ఎందుకు పనిచేయలేదు అని ఆ ఛానల్ ఎందుకు ప్రశ్నించడం లేదు జీవన్ రెడ్డి నాపై దుష్ప్రచారం చేయడానికి ఆయనకు సంబంధించిన కొన్ని యూట్యూబ్ చానల్స్ ప్రతినిధులతో నిన్న అర్ధరాత్రి వరకు ప్లాన్ చేశారు, మీడియాపై నేను అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వక్రీకరించారు, సోషల్ మీడియా ద్వారా జగిత్యాల జిల్లా మొత్తం దుష్ప్రచారం చేశారు,జీవన్ రెడ్డి కోసం మీడియా నన్ను ఈ విధంగా విధంగా కట్టడి చేయడం సరికాదు. 42 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని చెప్పుకుంటున్న జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ 14 సార్లు టికెట్ ఇస్తే ఆరుసార్లు గెలిచారు, రెండుసార్లు మంత్రి పదవితో పాటు మూడు సార్లు ఎంపీ టికెట్ ఇచ్చారు.జీవన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో తన వెంట ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి ఓబీసీలకు వైశ్యులకు టికెట్ ఇవ్వమని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని అడిగినారా, ఎవ్వరికైనా నామినేటెడ్ పదవులు లేదా పార్టీ పదవులు ఇప్పించినారా, కాంగ్రెస్ పార్టీలో సెకండ్ కాటగిరి ఎదుగుదలకు కృషి చేశారా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి ఏమి చేశారో చెప్పాలి.పిసిసి అధ్యక్షుడిగా రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేపట్టి జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం రేవంత్ రెడ్డి శ్రమించారు తప్ప ఇందులో జీవన్ రెడ్డి ప్రమేయం లేదు. జీవన్ రెడ్డి మూలంగా ధర్మపురి, చొప్పదండి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు గెలవలేదు.జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తప్ప జగిత్యాల నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలకు సామాజిక న్యాయం జరిగిందా అని దుయ్యబట్టారు.కార్యకర్తలకు ఉపయోగపడే కాంట్రాక్టులు ఇచ్చినారా..అలాంటి మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాట్లాడే హక్కు లేదు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, 2018 లో గజ్జెల కాంతం కు టికెట్ ఇస్తే నేను రాజీనామా చేస్తా అని జీవన్ రెడ్డి ఢిల్లీ పెద్దలను బ్లాక్ మెయిల్ చేసింది వాస్తవం కాదా జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయంగా ఆయనకు మించి ఎవరు ఎదిగినా జీవన్ రెడ్డి ఓర్చుకోలేరు.జీవన్ రెడ్డి గొప్ప నేత అయితే ఎంపీ గా, రెండు సార్లు ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చినప్పటికీ ఎందుకు గెలవలేదు.పెద్దలు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇతర ఉమ్మడి జిల్లా నేతలు కార్యకర్తల కృషి వల్లే జీవన్ రెడ్డి నాడు యం.ఎల్.సి గా గెలిచారు.అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నీ మళ్ళీ ఎమ్మెల్యే టికెట్ అడిగారు తప్ప ఆ టికెట్ మరొకరికి ఇవ్వాలని ఆయన సూచించలేదు. 2014 లో కేసీఆర్ కేటీఆర్ ఆదేశాలమేరకు జీవన్ రెడ్డి గారు నాకు చొప్పదండి ఎమ్మెల్యే టికెట్ రాకుండా చేశారు. అప్పుడు నేను కంటోన్మెంట్ లో పోటీ చేశాను.కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల వారిది అని భావించిన రేవంత్ రెడ్డి ఆలోచనతో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, కొంతమందికి నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు వచ్చాయి.జీవన్ రెడ్డి లాగ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వార్థ రాజకీయాలను చేయలేదు. 40 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని మోసింది తప్ప కాంగ్రెస్ పార్టీని జీవన్ రెడ్డి మోయలేదు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు జీవన్ రెడ్డి ఎందుకు న్యాయం చేయలేదు అని ప్రశ్నించడం తప్పా..?తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నీ, సోనియా గాంధీని, రాహుల్ గాంధీని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోను అని హెచ్చరించారు.ఈ సమావేశంలో సముద్రాల అజయ్, గడ్డం నాగరాజు, సుద్దాల లక్ష్మణ్, ఆవాల లత, తదితరులు పాల్గొన్నారు.

---

## అర్ధాకలితో అలమటిస్తున్న దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలకు కుడుపునిండా భోజనం అందించాలి: ఎస్ఎఫ్ఐ

**రెండోసారి అన్నం పెట్టుకున్న విద్యార్థులను మోకాళ్ళ పై నిలబెట్టిన ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి**

**మిర్యాలగూడ/29(పిసిడబ్ల్యూ న్యూస్):** మిర్యాలగూడ. భారత విద్యార్థి ఫెడరేషన్ మిర్యాలగూడ డివిజన్లికార్యదర్శి కుర్ర సైదా నాయక్లిమాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం శ్రీనివాస్ నగర్ లో వున్న దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల లో పేద మధ్యతరగతి విద్యార్థులుకడుపు నిండా అన్నం సరిపోలేదు అన్నం రెండోసారి పెట్టమని అడిగితే కనికరం లేని బిసి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామరచర్ల బీసీ గురుకుల పాఠశాల లోని 8వ క్లాస్ మరియు 9వ క్లాస్ విద్యార్థినిలు అన్నం సరిపోలేదు మళ్లీ పెట్టమన్నందుకు రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు సుమారు గంటపాటు మోకాళ్ళ మీద నిలబెట్టి ఇప్పటికే మైనస్ లో ఉన్నాము ఎక్కువ అన్నం ఎక్కువ కూరలు పెట్టలేము విద్యార్థులు ఎవరైనా అన్నం సరిపోలేదు మళ్లీ పెట్టండి అంటే అందరికీ ఇదే గతి అని దామరచర్ల బీసీ గురుకులం ప్రిన్సిపాల్ విద్యార్థినులను చిత్రహింసలకు గురి చేస్తున్న దృశ్యం ఎవరైనా విద్యార్థులు ఇట్టి విషయాలను తల్లిదండ్రులు గాని బయట వ్యక్తులకు గాని తెలియజేసినట్లయితే వారికి టీసీలు ఇచ్చి పంపిస్తామని బెదిరిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల కు నాణ్యమైన భోజనం పెట్టాలని ఒక పక్క నెలకోసారి విజిటింగ్ చేయిస్తున్నా



.ఇలాంటి కనికరంలేని దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని.గత 20రోజుల నుంచి ఎలాంటి మెను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.నల్లగోండ బిసి బాలికల గురుకుల పాఠశాల RCOదృష్టికి ఎన్నీ సార్లు తీసుకుని పోయినా ఫలితం లేదు కావున తమరు పెద్ద మధ్యతరగతి విద్యార్థుల ను అర్థాకలితో అలమటిస్తున్న పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ జిల్లా కమిటీ సభ్యులు సంపత్ బన్నీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

---

## ఇది అక్షరం నేర్పిన బడి .. ఎప్పటికీ ఉంటాను రుణపడి..

- షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్..
- జియాన్ స్కూల్లో 2007-08 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం..
- ముఖ్యఅతిథిగా పూర్వ విద్యార్థి, మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్..
- బడి జ్ఞాపకాలు నెమరు వేసుకొని.. గురువుల ఆశీస్సులు తీసుకున్న యువ నేత..
- వైభవంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**షాద్ నగర్, మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది తనకు అక్షరం నేర్పించిన బడి.. ఎన్నెన్నో జ్ఞాపకాలను, అనుభూతులను మిగిల్చిన అమ్మ ఒడి.. అందుకే ఉంటాను ఎప్పటికీ ఈ పాఠశాలకు రుణపడి.. అంటూ మున్సిపల్ చైర్మన్ అందె మోహన్ ఉద్వేగంగా మాట్లాడారు. పట్టణంలోని జియాన్ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక తిరుమల బంకెట్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి గురువులతో తన జ్ఞాపకాలను ఆయన పంచుకున్నారు. బడి లేకపోతే విద్య లేదని, విద్య లేకపోతే భవిష్యత్తులో ఎదగలేమని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాల నా జీవితాన్ని ముందుకు నడిపించిన ఒక ఆలయం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం తనకు చదువు నేర్పిన గురువులను సత్కరించి పాదాభివందనం చేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు కూడా తనకొద్దీ బోధించిన గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కల్పన, పద్మ, మల్లేష్, భానుచందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



---

## వెల్‌జర్లలో ఘనంగా శ్రీ సీతారాముల రథోత్సవం

**ధర్మానికి ప్రతీక శ్రీరాముడు**

**సర్పంచ్ ఆర్ బాబు నాయక్**

**షాద్ నగర్,మార్చి 29(పిసిడబ్ల్యూ న్యూస్):**ఫరూఖ్‌నగర్ మండలం వెల్ జర్ల గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి రథోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.రథోత్సవం సందర్భంగా భక్తులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.జాతరకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేసి సాఫీగా నిర్వహించడంలో నిర్వాహకులు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ బాబు నాయక్ మాట్లాడుతూ...ధర్మం పట్ల శ్రీరాముని నిబద్ధత, లక్ష్మణుని అనుసరణ, భరతుని బాధ్యత, హనుమంతుని సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.శ్రీరాముడు తన జీవితంతో ధర్మబద్ధ జీవనానికి మార్గదర్శకుడిగా



నిలిచాడని అన్నారు.ప్రజలు కూడా శ్రీరాముని బాటలో నడుస్తూ కుటుంబ విలువలను కాపాడుకుంటూ జీవించాలని సూచించారు.శ్రీరామచంద్రుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచు లు వాడ్యాల సుధాకర్ రెడ్డి,లస్కర్ నాయక్, పోలేపల్లి బాలమని,గ్రామ పెద్దలు కావాలి నర్సింహులు, అనిమి శివరాజ్ గౌడ్, పోలే పల్లి విష్ణు గౌడ్, దాస్య నాయక్, కటికెల తిరుపతి యాదవ్ ,అనీమి గణేష్ గౌడ్, జాంగారి జంగయ్య, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ,జాంగారి రవి, కావాలి యాదయ్య, అనిమి బాలరాజు గౌడ్ ,దొడ్డి రామదాసు, దొడ్డి రవి, అనిమి ముకుంద గౌడ్,కావాలి జంగయ్య, కావాలి చిన్న నర్సింహులు,కెవి ఎం, లోక్య నాయక్, సత్యం రెడ్డి, మేక ప్రశాంత్ రెడ్డి,నవీన్ బాబు గుప్త, దొడల శివ కుమార్ యాదవ్, అనీమీ రఘు గౌడ్, తూప్పారి కుమార్,అనిమి అఖిల్ గౌడ్, మహేష్ గౌడ్, అనిమి గోపాల్ గౌడ్ ,సునీల్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,విష్ణు యాదవ్, తుప్పరి యాదయ్య, దొడల రఘుపతి యాదవ్, కటికెల నవీన్, టాక్యా నాయక్ ,లక్ష్మ న్ నాయక్ , లొక్య నాయక్,చందర్ నాయక్ దొడల శ్రీను యాదవ్,తుప్పరీ చెన్నయ్య, తుప్పారి శేఖర్ ,తుప్పరి కుమార్, తూప్పరి రమేష్,వార్డు సభ్యులు వెంకటయ్య, కావాలి లక్ష్మ య్య,తుప్పరీ రమేష్, దొడ్డి లక్ష్మి రవీందర్,తుప్పరి వనజ కుమార్, వడ్ల అనిత ఆచరీ , రవి నాయక్, లావణ్య దేవేందర్, ప్రవలిక మహేష్ యాదవ్, పవన్ ముదిరాజు, చందర్ నాయక్,గ్రామ ప్రజలు, గ్రామ యువజన సంఘాల నేతలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆ సమస్యతో బాధపడుతున్నా

తెలుగు చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ నటుడిగా తనదైన ముద్ర వేశాడు అడివి శేష్. ఇప్పటివరకు 'క్షణం', 'గూఢచారి', 'మేజర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్లతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుని ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. తెరపై ఎంతో ఆత్మవిశ్వాసంతో, ధైర్యవంతుడైన పాత్రల్లో కనిపించే ఈ హీరో, నిజ జీవితంలో తాను ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య గురించి తాజాగా రివీల్ చేశారు. తాను గత కొంతకాలంగా 'తీవ్రమైన ఆందోళన' సమస్యతో పోరాడుతున్నట్లు ఆయన బహిరంగంగా వెల్లడించారు.సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో ఉండే సెలబ్రిటీలు తమ వ్యక్తిగత సమస్యలను, ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను బయటపెట్టడానికి వెనకాడుతుంటారు. కానీ, అడివి శేష్ అత్యంత ధైర్యంగా తన పరిస్థితిని వివరించారు. ఈ యాంగ్జైటీ సమస్య తన రోజువారీ జీవితంపై, ముఖ్యంగా వృత్తిపరమైన బాధ్యతలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఆయన పంచుకున్నారు. ఒత్తిడి పెరిగినప్పుడు కలిగే ఆందోళన వల్ల కొన్నిసార్లు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని, దీని నుంచి బయటపడటం ఒక నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు." నాకు తీవ్రమైన యాంగ్జయిటీ సమస్య ఉంది. ఉదయాన్నే షూటింగ్ మొదలయ్యే ముందు చాలా భయంగా ఉంటుంది. ఆ సమయం నాకు చాలా గందరగోళంగా గడుస్తుంది. దీని నుంచి బయటపడటానికి అరోమాథెరపీ, కళ్లపై ఐస్ పెట్టుకోవడం వంటి చిన్న చిన్న పనులు చేస్తుంటాను. ఇవి నాకు అలవాట్లుగా మారిపోయాయి" అని అన్నారు అడివి శేష్. ఏదైనా భావోద్వేగమైన సన్నివేశంలో నటించాల్సి వస్తే ముందు రోజు రాత్రి నుంచి తన ఎమోషన్స్ ఆ మూడ్ కు తగ్గట్లుగా మార్చుకుంటానని అన్నారు.మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించడమే లక్ష్యంగా ఆయన ఈ విషయాన్ని పంచుకున్నారు. "మనం శారీరక ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యతను మానసిక ఆరోగ్యానికి కూడా ఇవ్వాలి. ఏదైనా సమస్య ఉంటే దాని గురించి మాట్లాడటంలో తప్పు లేదు" అని అన్నారు.. ప్రస్తుతం ఆయన ఈ సమస్యను అధిగమించడానికి అవసరమైన చికిత్స, జీవనశైలి మార్పులను మారుస్తున్నట్లు తెలిపారు.




## అలాంటి హీరోను నా జీవితంలో చూడలేదు.


మెగాస్టార్ చిరంజీవి రచయిత తనికెళ్ల భరణి ఆయనతో తమ అనుబంధాన్ని, ప్రత్యేకమైన అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. చిరంజీవి పేరులోని మాజిక్, మ్యూజిక్ గురించి మాట్లాడుతూ, ఆయన అసలు పేరు శివశంకర ప్రసాద్ అని గుర్తుచేశారు. సినీ పరిశ్రమకు వచ్చిన కొత్తలో తనకు ఒక కల వచ్చిందని, అందులో ఎవరో చిరంజీవి అని పిలిచినట్లు వినిపించిందని చిరంజీవి తనతో చెప్పినట్లు భరణి వివరించారు. ఆంజనేయ స్వామి భక్తుడైన చిరంజీవి, చిరంజీవులు జాబితాలో ఆంజనేయ స్వామి కూడా ఉండటంతో ఆ పేరు తన తల్లికి చెప్పగా, ఆమె బాగుందని చెప్పారని తెలిపారు. చిరంజీవి అంటే శాశ్వతత్వం అని, అందుకే ఆ పేరుకు ఉన్న ప్రత్యేకత చిరంజీవికి ఉందని భరణి పేర్కొన్నారు. ఈ కారణంగానే ఆయనతో ఇంటర్వ్యూ చేయడానికి చాలా ఇష్టంగా అంగీకరించానని భరణి వెల్లడించారు.చిరంజీవితో తన మొదటి సినిమా అనుభవాన్ని తనికెళ్ల భరణి వివరించారు. అది జగదేక వీరుడు అతిలోక సుందరి చిత్రం. ఊటీలో షూటింగ్ జరుగుతుండగా, తనికెళ్ల భరణికి ఫోన్ వచ్చిందని, ప్రత్యేకమైన గెటప్ అవసరం లేదని, తన సాధారణ లాల్చీ, జీన్స్ ప్యాంట్లోనే షూటింగ్‌కు రావాలని చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో ఒక ఫైట్ సీన్ తనకిందని, అందులో చిరంజీవిని తాను హాకీ స్టిక్‌తో కొట్టాలని దర్శకుడు కోరారని తలో చిరంజీవికి తెలియకపోయినా, ఏ టైమింగ్‌కు ఎలా నటించాలో ఆయనకు తెలిసిన అద్భుతమైన నటుడని భరణి ప్రశంసించారు. ఆ సినివామ్‌లో ఖాతా ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా పవన్ తో దిగిన ఒక క్యూట్ ఫోటోను షేర్ చేసిన అన్నా లెజినోవా.. 'చాలా కాలం నుంచి ఇన్ స్టాగ్రామ్ లోకి అడుగుపెట్టాలని చూస్తున్నాను. అందుకు ఇదే సరైన సమయం అనిపించింది. మెగాస్టార్ చిరంజీవి గారి ఆశీస్సులతో , పవన్ కల్యాణ్ సపోర్టు తో మీ ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది' అని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇన్ లోకి ఎంట్రీ ఇచ్చిన వెంటనే ఆమె తన కుటుంబ సభ్యులతో పాటు, ఇతర సెలబ్రిటీలను కూడా అనుసరించింది. అందులో సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ , సమంత, అలియా భట్ తదితర స్టార్స్ కూడా ఉన్నారు. ఇక పవన్ కల్యాణ్ కూడా తన భార్యకు స్వాగతం చెబుతూ ఇన్ స్టా గ్రామ్ లో ఒక పోస్ట్ పెట్టాడు.. 'అన్నా లెజినోవా' కి మనస్ఫూర్తిగా ఇన్ స్టాగ్రామ్ లోకి స్వాగతం పలుకుతున్నాను. ఈ స్పేస్ లోకి వచ్చినందుకు మీకు ఆల్ ది బెస్ట్. రాబోయే రోజుల్లో నీ విలువైన ఆలోచనలను ఈ స్పేస్ ద్వారా ఎలా పంచుకోబోతున్నావో తెలుసుకోవాలని నాకు కూడా కుతూహలంగా ఉంది' అని రాసుకొచ్చారు పవన్ కల్యాణ్.కాగా అన్నా లెజినోవా షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. ఆమె అలా ఇన్ స్టా గ్రామ్ ఖాతా ఓపెన్ చేసిందో లేదు కానీ ఫాలోవర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. ఇప్పటివరకు సుమారు 157ఖ (ఒక లక్ష 57 వేల మంది) అన్నా లెజినోవాను ఫాలో అవుతున్నారు.

## మొన్నటిదాక తోపు సింగర్.. ఇప్పుడు స్పెషల్ పాటతో గ్లామర్ బీభత్సం.



మొన్నటి వరకు ఆమె ఫేమస్ సింగర్. అలాగే అందంలో హీరోయిన్లకు మించిపోయిన ముద్దుగుమ్మ. అనిరుధ్‌తో పలు పాటలు పాడిన ఈ గ్లామరస్ సింగర్. ఇప్పుడు స్పెషల్ సాంగ్‌లో నటించింది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న 'డకాయిట్' కోసం తొలిసారి కాలు కదిపింది. చిచ్చుబుడ్డి అంటూ సాగే ఈ పాటని లెక్క ప్రకారం ఈ సాయంత్రమే రిలీజ్ చేయాలి.
అడివి శేష్, శృతి హాసన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'డకోయిట్' ). ఈ సినిమా ప్రకటించినప్పటి నుండి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో టాలీవుడ్ హీరోయిన్ నటించింది. అడివి శేష్, శృతి హాసన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'డకోయిట్' . ఈ సినిమా ప్రకటించినప్పటి నుండి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో టాలీవుడ్ హీరోయిన్ నటించింది.ఆమె మరెవరో కాదు జోనితా గాంధీ. ఇప్పటివరకు తెలుగు చిత్రపరిశ్రమలో తన మధురమైన గొంతుతో, దక్షిణాది, ఉత్తరాదిలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ముఖ్యంగా 'అరబిక్ కుత్తు' (పుష్ప), 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ పాటలతో ఆమె పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది.
ఆమె మరెవరో కాదు జోనితా గాంధీ. ఇప్పటివరకు తెలుగు చిత్రపరిశ్రమలో తన మధురమైన గొంతుతో, దక్షిణాది, ఉత్తరాదిలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ముఖ్యంగా 'అరబిక్ కుత్తు' (పుష్ప), 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ పాటలతో ఆమె పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది. అయితే, కేవలం గాయనిగానే కాకుండా, ఇప్పుడు ఆమె తనలోని డ్యాన్సింగ్ టాలెంట్‌ను కూడా చూపించబోతోంది. 'డెకాయిట్' సినిమాలో రాబోయే ఈ మాస్ సాంగ్‌లో జోనితా స్టెప్పులు వేయనున్నట్లు సమాచాం. ఈ సినిమాను షానెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఒక రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.అయితే, కేవలం గాయనిగానే కాకుండా, ఇప్పుడు ఆమె తనలోని డ్యాన్సింగ్ టాలెంట్‌ను కూడా చూపించబోతోంది. 'డెకాయిట్' సినిమాలో రాబోయే ఈ మాస్ సాంగ్‌లో జోనితా స్టెప్పులు వేయనున్నట్లు సమాచారం. ఈ సినిమాను షానెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఒక రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.అడివి శేష్ ఈ సినిమాలో చాలా పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుండగా, శృతి హాసన్ ఆయనకు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి చిత్రీకరిస్తున్నారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు.అడివి శేష్ ఈ సినిమాలో చాలా పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుండగా, శృతి హాసన్ ఆయనకు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి చిత్రీకరిస్తున్నారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు.సాధారణంగా సినిమాల్లో స్టార్ హీరోయిన్లు లేదా స్పెషల్ సాంగ్ ఆర్టిస్టులు ప్రత్యేక గీతాల్లో నటిస్తుంటారు. కానీ, ఒక పాపులర్ సింగర్ ఇలాంటి సాంగ్‌లో నటించడం విశేషం. ఈ పాట సినిమా కథా గమనంలో చాలా కీలకంగా ఉంటుందని, జోనితా గ్లామర్, డ్యాన్స్ ఈ సాంగ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది. సాధారణంగా సినిమాల్లో స్టార్ హీరోయిన్లు లేదా స్పెషల్ సాంగ్ ఆర్టిస్టులు ప్రత్యేక గీతాల్లో నటిస్తుంటారు. కానీ, ఒక పాపులర్ సింగర్ ఇలాంటి సాంగ్‌లో నటించడం విశేషం. ఈ పాట సినిమా కథా గమనంలో చాలా కీలకంగా ఉంటుందని, జోనితా గ్లామర్, డ్యాన్స్ ఈ సాంగ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది.





## ముక్కుకు సర్జరీపై క్లారిటీ ఇచ్చిన నటి అలయ

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల లుక్స్ మీద సోషల్ మీడియాలో చర్చలు జరగడం సర్వసాధారణం. తాజాగా యువ నటి అలయ ఎఫ్ ఇలాంటి ఒక ఆసక్తికరమైన చర్చకు కేంద్రబిందువుగా మారారు. ముంబైలో జరిగిన 'లాక్మే ఫ్యాషన్ వీక్'లో ఆమె ర్యాంప్ వాక్ చేసిన వీడియో వైరల్ కావడంతో, ఆమె ముక్కు మరియు పెదవులకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారంటూ నెటిజన్లు కామెంట్స్ చేయడం మొదలుపెట్టారు. ఈ వార్తలపై అలయ ఎఫ్ తనదైన శైలిలో స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు.తను ఎలాంటి సర్జరీ చేయించుకోలేదని అలయ స్పష్టం చేశారు. "నా కామెంట్స్ సెక్షన్ లో చాలా మంది నేను సర్జరీ చేయించుకున్నానని అనుకుంటున్నారు. కానీ నేను మీకు ప్రామిస్ చేస్తున్నాను, నేను ఏమీ చేయించుకోలేదు. ఒకవేళ చేయించుకుంటే ఆ విషయాన్ని నేనే మీకు గర్వంగా చెప్పేదాన్ని. నేను ఇలాంటి విషయాలను దాచుకునే రకం కాదు" అని ఆమె పేర్కొన్నారు. ముఖంలో కనిపిస్తున్న మార్పుకు సరైన లైటింగ్, ముఖానికి మసాజ్ చేసుకోవడం, సరిపడా నీరు తాగడం, మంచి అలవాట్లు కారణం కావొచ్చు కానీ సర్జరీ కాదని ఆమె వివరించారు.గతంలో ముక్కు సర్జరీఅయితే, గతంలో ఒక టాక్ షోలో పాల్గొన్నప్పుడు ప్లాస్టిక్ సర్జరీ ఆలోచన గురించి అలయ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన ముక్కుకు ఎడమ వైపున ఒక చిన్న 'బంప్' (చిన్న గడ్డ లాంటి ఉబ్బెత్తు) ఉందని, దానిని సరి చేయించుకోవాలని ఒకప్పుడు అనుకున్నట్లు ఆమె అంగీకరించారు. కానీ అది చాలా చిన్న విషయమని, చాలా మందికి అది అసలు కనిపించదని గ్రహించిన తర్వాత సర్జరీ ఆలోచనను విరమించుకున్నారు. "అది చాలా చిన్న విషయం, దాని కోసం సర్జరీ చేయించుకోవడం అనవసరం" అని ఆమె అప్పట్లో తేల్చి చెప్పారు.నేటి కాలంలో సెలబ్రిటీల సహజమైన అందం కంటే సర్జరీల మీదే ఎక్కువ చర్చ జరుగుతోంది. అలయ ఎఫ్ ఇచ్చిన ఈ వివరణతో ఆమె అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. టెక్నాలజీ మరియు మేకప్ మాయాజాలం వల్ల ముఖం ఎలా మారినా, అది సహజమైన అందమే అని ఆమె నిరూపించారు. నిజాయితీగా స్పందించిన అలయ తీరును పలువురు నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

## మనోడు గోల్డెన్ స్పూన్...





కమెడియన్ సుదర్శన్ తన పుట్టిన గడ్డ నెల్లూరుతో తనకున్న అనుబంధాన్ని, కుటుంబ సభ్యులతో ఉన్న ఆనంద క్షణాలను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. నెల్లూరుకు సంబంధించిన వివరాలను, అక్కడి ప్రజల తెలివితేటలను, సినీ పరిశ్రమకు సంబంధించిన విశేషాలను ఆయన వెల్లడించారు. ప్రతి సంక్రాంతి, వినాయక చవితి పండుగలకు తప్పకుండా నెల్లూరులోని తన స్వగ్రామానికి వెళ్తానని సుదర్శన్ తెలిపారు. పని ఉంటే తానూ స్వయంగా వెళ్తానని, లేదంటే కుటుంబ సభ్యులు తనను సందర్శించడానికి వస్తుంటారని పేర్కొన్నారు. తాను నెల్లూరు వెళ్లినప్పుడు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు ఎంతో ఆనందిస్తారని, తన గురించి గర్వంగా చెప్పుకుంటారని సుదర్శన్ చెప్పారు. నెల్లూరు గురించి మాట్లాడుతూ, అది పూర్తి పల్లెటూరు కాదని, నెల్లూరు పట్టణానికి మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తకాలువ అనే అర్బన్ ప్రాంతమని వివరించారు. తెలుగు సినీ పరిశ్రమలో నెల్లూరు నుంచి చాలా తక్కువ మంది నటులు ఉన్నారని.. తాను, ఆర్.పి మాత్రమే ప్రముఖంగా ఉన్నామని తెలిపారు. ప్రముఖ దివంగత నటుడు రమణారెడ్డి కూడా నెల్లూరు వాసేనని, ఆయన విగ్రహం తమ ప్రాంతంలో ఉందని గుర్తు చేసుకున్నారు. నెల్లూరు వాసులు చాలా తెలివైన వారని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఏదో ఒక వ్యాపారం చేసుకుంటారని సుదర్శన్ పేర్కొన్నారు.